❖•❖•❖ 50 ❖•❖•❖

# యేసు పలికిన చివరి మాట

*“అప్పుడు యేసు గొప్ప శబ్దముతో కేకవేసి, ‘తండ్రీ, నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాననెను.’ ఆయన యీలాగు చెప్పి ప్రాణము విడిచెను” (లూకా 23:46).*

చివరి మాటలు పలుకుచు ఆయన కేకవేయుటతో, యేసు తండ్రి చిత్తమునకు తనను తాను సంపూర్ణంగా అప్పగించుకొనుచున్నాడనియు, దేవుడు ఆయనకు అప్పగించిన పనిని ఆయన నెరవేర్చాడనియు, తన గంభీరమైన సిలువ శ్రమను అనుభవించిన తరువాత ఆయన ప్రవేశింపబోవుచుండిన విశ్రాంతి గూర్చి ఎరిగినవాడై యుండెననియు వ్యక్తము చేశాడు. ఈ ప్రార్థనతో, తన ప్రాణము ఆయన శరీరమును విడిచిపెట్టి పరదైసులోనికి ప్రవేశించి, ఆదివారము ఉదయం వరకు, వైభవోపేతమైన తన మృతుల పునరుత్థాన ఉదయం వరకు అక్కడ నిలిచియుండవలెనని ఆయన దానికి అనుమతి నిచ్చాడు. ఈ చిట్టచివరి మాట పలికిన కొద్ధిసేపట్లోనే, లూకా 23:43లో ఆయన పశ్చాత్తాపపడిన దొంగకు ఆయన ఇచ్చిన వాగ్దానమును రుజువు చేస్తాడు. ఒక సైనికుడు వచ్చి దొంగ కాళ్లను విరుగ్గొడతాడు; అప్పుడు ఆ దొంగ ప్రాణం విడుస్తాడు. వాని ప్రాణం వాని శరీరమును విడిచి యేసు ప్రాణముతో కూడ నీతిమంతుల ఆత్మలు నిలిచియుండు చోట కలిసికొని ఇహసంబంధ కాలము ముగియు వరకు రక్షణానందములో మునిగి తేలుచుంటుంది.

సిలువపై మరణావస్థలో నుండిన యేసు తన చివరి మాటలు పలుకుచుండగా, కీర్తనలు 31:5లో గల వాక్యమును క్లుప్తంగా ఉల్లేఖించి చెప్పాడు. దావీదు ఉద్దండమైనదై మనస్తాపమును కలుగుజేయుచుండిన ఉపద్రవము గుండా సాగుచుండిన తన ప్రయాణాన్ని వివరిస్తూ ఈ కీర్తనను రచించియుండవచ్చును. యేసు ఆ మాటలలోని ఒక వరుసను తీసికొని, దానిని యింకా కొంచెము ఔన్నత్యమైన తలము లోనికి పైకెత్తి, తన ప్రాణమును తిరిగి దేవునికి అప్పగించుచున్నాడని ప్రకటించుచుండగా ఆయనకే వర్తించునట్లు మల్చుకొన్నాడు. “నా ఆత్మను నీ చేతికప్పగించుచున్నాను; యెహోవా, సత్యదేవా, నన్ను విమోచించువాడవు నీవే” అని దావీదు పలికాడు. యేసు ఈ ద్విపదములోని మొదటి భాగమును మాత్రమే ఉపయోగించుచు, ఏకవచనములో ఉన్న “చేతి” ని “చేతులు”గా మార్చి, తన ప్రార్థనగా పలికాడు.

*ఆయన చేసిన ఈ ప్రకటన ఒప్పిదమైన మనోనిశ్చలతను ప్రతిబింబించుచున్నది.* సంపూర్ణంగా తన తండ్రి శ్రద్ధ ఎరుకైయున్న లక్షణముగలవాడు మాత్రమే ప్రదర్శింపగల ప్రశాంతత దీనిలో కనబడుచున్నది. మన పాపముల పరిహారార్థమై తనను తాను అర్పించుకొను పెనుతుఫాను గుండా ఆయన వెళ్లి ఇప్పుడు తిరిగి దేవుని సహవాసములోనికి రానైయున్నాడు. చీకటి గతించిపోయింది, దేవుని సన్నిధిగల సూర్యరశ్మి ఇప్పుడు ప్రకాశించుచున్నది.

యేసు సిలువ మీద వ్రేలాడుచుండిన ఆరు గంటల వ్యవధిని రెండు ప్రార్థనలతో, ఆరు గంటల ఆరంభంలో ఒక ప్రార్థన మరియు దాని ముగింపులో మరొక ప్రార్థనతో మధ్య ఈ

ప్రార్థనలకు కొంత ఎడమిచ్చాడు. ఈ రెండూ కూడ "తండ్రీ" అని పలుకుటతో మొదలయ్యాయి. ఆయన దేవుని రెండుసార్లు సంబోధించిన సంబోధనల మధ్యలో, యేసు పరలోకపు మరియు నరకపు ఉగ్రతను అనుభవించాడు. ఈ సమయంలో ఆయన భరించిన బాధను మర్త్యమగు ఏ మానవ మనస్సైనను అవగాహన చేసికొనలేదు. ఆయన అనుభవించిన అత్యంత తీవ్రమైన బాధ మన నిమిత్తము పాపమై తన తండ్రి సన్నిధిలో నుండి వేరైనప్పుడు కలిగిన భయంకరమైన వేదనయై యుండినదని చెప్పుట అతిశయోక్తి కాదు. నలుగగొట్టుచుండిన ఈ ఆవేదన అందరికీ సుపరిచితమైన కీర్తనలో గల ఉల్లేఖనముతో నిర్వచింపబడింది: "నా దేవా, నా దేవా, నన్నెందుకు చెయ్యి విడిచితివి?" (మత్తయి 27:46; కీర్తనలు 22:1 చూడుము). అంతకు మునుపు అయన అనుభవించుచుండిన విషయముల గూర్చి ఒక అవగాహననిచ్చుటకు ఆయన ఈ మాటలు ఉపయోగించాడు. ఆయన ఉల్లేఖనముతో నిర్వచింపబడింది: "నా దేవా, నా దేవా, నన్నెందుకు చెయ్యి విడిచితివి?" (మత్తయి 27:46; కీర్తనలు 22:1 చూడుము). అంతకు మునుపు ఆయన అనుభవించుచుండిన విషయముల గూర్చి ఒక అవగాహననిచ్చుటకు ఆయన ఈ మాటలు ఉపయోగించాడు. ఆయన ఉల్లేఖించి చెప్పిన ఈ కీర్తనలోని మొదటి వచనము ఒక ప్రశ్న కంటె ఎక్కువగా ఒక ప్రకటనగా ఉపయోగింపబడింది.

దేవునితో ఆయన కలిగియుండిన సహవాసము ఇప్పుడు పునరుద్ధరింపబడింది. మన పాపముల నిమిత్తము ఆయన అనుభవించిన శ్రమలవలన కలిగిన బాధ ఇప్పుడు లేదు. చివరకు, క్షీణించిపోయిన శరీరము మరియు బలముతో, ఆయన తన ప్రాణమును తన తండ్రి చేతులకు అప్పగించుకొన్నాడు.

*యేసు పలికిన చివరి పలుకు నమ్మకము మరియు విశ్వాసము గూర్చిన ఒక సందేశమై కూడా ఉన్నది.* యేసు తన తండ్రిని ఎరిగియుండెను, మరియు ఆయన ఎక్కడికి వెళ్లుచుండెనో కూడ ఎరిగియుండెను. ఆయన తన ప్రాణమును తన తండ్రి చేతులకు అప్పగించుచుండెను. లూకా 23:46లో వాడబడిన గ్రీకు పదము *paratithemi* ("అప్పగించుకొను"), "బాధ్యతాయుతమైన ఒప్పగింత" అని సలహా ఇచ్చు హెబ్రీ పదమును అనువదించుచున్నది. ఒకరి అత్యంత ప్రశస్తమైన సొత్తును మరొకరి క్షేమకరమైన సంరక్షణలో ఉండుట అను అభిప్రాయమును ఇది కలుగజేయుచున్నది.

యేసు మనుష్యుల చేతుల్లో ఉండెను – క్రూరమైన, కఠినులైన, ఘాతుకమైనవారై యుండి ఆయనను తృణీకరించినవారి చేతుల్లో ఉండెను. వారు నరకపు ఉగ్రతను ఆయనపై మోపారు. పెంతెకొస్తు దినాన పేతురు, "... యీయనను మీరు దుష్టులచేత సిలువ వేయించి చంపితిరి" అని కూడుకొని యుండిన జనసమూహంతో చెప్పాడు (అపొస్తలుల కార్యములు 2:23). మానవుల హస్తాలు చేయగలిగినంత ఘోరాతిఘోరమును చేశాయి. ఇప్పుడు ఆయన తన ప్రాణమును దేవుని హస్తాలకు అప్పగించుకొన్నాడు.

దేవుని హస్తాలు మృదువైనవే అయినప్పటికిని అవి సర్వశక్తిమంతమైనవి; అవి సున్నితమైనవే, అట్లయినను అవి మనలను ఇతరమైన ఏ హస్తములు పట్టుకోలేనంత స్థిరంగా పట్టుకొనగలవు. వారు ఆయనను పరదైసుకు మోసుకవెళ్లి ఆయన ప్రాణమును పునరుత్థానము వరకు అక్కడే నిలిపియుండలసిన బాధ్యతను యేసు వారికప్పగించాడు. దేవుడు, "నేను ... నా చేతినీడలో నిన్ను కప్పియున్నాను" అని చెప్పుచూ తన ప్రజలకు భద్రత గూర్చిన భరోసాను

వాగ్దానం చేశాడు (యెషయా 51:16బి). "ఆయన పుడిసిటిలో" నివసించియుండగల భద్రత గూర్చి మాత్రమే మనము ఊహించుకొనగలము (యెషయా 40:12ఎ).

దేవుని హస్తాలు ఆ నాడు కల్పించినట్లే, నేడు సహితము సాధ్యమైనంత అధిక భద్రతగల చోటును కల్పించగల హస్తములై యున్నవి. గడిచిన సంవత్సరాల్లో అనేక మంది విశ్వాసులు, యేసు మాదిరిని అనుకరిస్తూ, యేసు చివరిగా పలికిన మాటలు వారి స్వంత మాటలుగా పలుకుచుండుటలో ఆశ్చర్యమేమీ లేదు.

పైపెచ్చు ఆయన చివరి పలుకులు దైవీకమైన ఆయన చిత్తమును మరియు శక్తిని ప్రతిబింబించుచున్నవి. ఆయన ఒక నిబద్ధతా ప్రకటనను ఘోషించాడు. యేసు మరణించుటకు ఎన్నుకొనుచుండెను. ఏమేమి చేయవలెనని ఆయన తండ్రి ఆయనకు అప్పగించి పంపించియుండెనో వాటినన్నిటిని పూర్తిగా సంపూర్తి చేసిన తరువాత, బాధ మరియు దుఃఖము అను చేదు గిన్నెలోనిది త్రాగిన తరువాత, ఆయన తన ప్రాణమును అప్పగించాడు.

ఆయన తన శిష్యులకు తన సమాధానమునొసగి, తన వస్త్రములను ఆయనను సిలువవేసిన సైనికులకిచ్చాడు. తన తల్లిని గూర్చిన చింతను యోహానుకు అప్పజెప్పాడు, తన శరీరమును అరిమతయియ యోసేపుకు అప్పగించాడు; కానీ తన ప్రాణమును దేవునికి అప్పగించాడు. ఇవి ఇహమందు ఆయన చిట్టచివరిసారిగా చేసికొన్న ఎంపికలై యున్నవి.

యేసు తన ప్రాణమును, ఒక పూచీగా, దేవుని హస్తాలకు అప్పగించాడు. ఆయన ఇలా చేయుచుండగా, మనము ఆయన సార్వభౌమ అధికారమును మరియు ఆధిపత్యమును చూడగలము. యోహాను 10:18 చదువుము. ఆయన కేవలము తన స్వేచ్ఛాపూరితమును చైతన్యవంతమునైన చిత్తము చొప్పుననే మరణ బలమునకు లొంగిపోయాడు. ఆయన జీవమునకును మరణమునకును ప్రభువై యున్నాడు. ఈ రెండింటి తాళపు చెవులు కూడా ఆయన హస్తాల్లో ఉన్నవి.

మరణమును సూచించు ఒక పదజాలమును మత్తయి ఉపయోగించాడు, కానీ అది ఎంపిక చేసికొనుటకు యేసు స్వతంత్రమును సహితము కలిగియుండెనను అభిప్రాయమును కూడా కలిగిస్తుంది. "యేసు మరల బిగ్గరగా కేకవేసి *ప్రాణము విడిచెను*" అని మత్తయి చెప్పుచున్నాడు (మత్తయి 27:50; నొక్కి చెప్పింది నాది). "దూరముగా పంపించుట" అని అర్థమిచ్చు *aphiemi* అను గ్రీకు పదము, ఒక రాజు ఆయన దాసులలో ఒకనిని పనిలో నుండి తొలిగించు విధముగానే ఆయన తన ప్రాణమును విడిచాడని సలహా ఇచ్చుచున్నది.

యేసు జీవితంలోని ఈ చిట్టచివరి గడియ గూర్చి లూకా, "ఆయన యీలాగు చెప్పి, ప్రాణము విడిచెను" అని వ్రాయచున్నాడు (లూకా 23:46బి). "ప్రాణము" (*ekpneo*) సందర్భములో మార్కు తన రచనలో ఇదే క్రియాపదమును ఉపయోగించాడు, "అంతట యేసు గొప్ప కేకవేసి ప్రాణము విడిచెను" (మార్కు 15:37; 39 వ. చూడుము). లూకా వ్రాయుచున్న వివరము, దేవుడు తన ప్రాణమును చేర్చుకొనవలెనని ఆయనకు ప్రార్థించి ఆ తరువాతనే తన శక్తి యంతటితో తీసికొన్న తుది శ్వాసతో ప్రాణము విడిచాడని సలహా ఇచ్చుచూ, ప్రాణము అక్షరాలా బయటికి వెళ్లిపోవుటపై దృష్టిని కేంద్రీకరించుచున్నది. యోహాను వ్రాసిన వివరము యేసు మరణము ఒక ప్రాణాంతకమైన అవసరమై యుండుటకు బదులుగా ఒక స్వచ్ఛందమైన చర్యయను వాస్తవమును నొక్కిచెప్పుచున్నది. "యేసు ... తల

వంచి ఆత్మను అప్పగించెను” అని యోహాను వ్రాయుచున్నాడు (యోహాను 19:30బి). చివరి ప్రార్థనా వాక్కు తన పెదవుల మీదుగా జారినప్పుడు ఆయన మరణించాడు; అనగా, ఆయన తననుతాను దేవుని హస్తములకు అప్పగించుకొనుచుండగా తన శరీరములో నుండి ప్రాణము విడిచాడని దీని భావము.

మన ప్రభువు పలికిన కొన్ని చివరి మాటలు స్తెఫను మరణములో ప్రతిధ్వనించుచున్నవి (అపొస్తలలు కార్యములు 7:59). మనుష్యకుమారుడు కీర్తనకారుని మాటలను తనకు తగినట్లు మార్చుకొన్నాడు, స్తెఫను మనుష్యకుమారుని మాటలను తన దుస్థితికి అనుకూలించునట్లు మార్చుకొన్నాడు. దావీదు దేవునికి, “సత్య దేవునికి” చేసిన వినతి (కీర్తన 31:5) యేసు విషయంలో అది తండ్రికి చేసిన సంబోధనయైనది; స్తెఫను విషయంలో, తండ్రికి చేయబడిన అదే సంబోధనము, అతడు యేసుకు చేసిన విన్నపమైనది. స్తెఫను మనుష్యకుమారుడు చేసినదానిని చేయలేకపోయాడు; ఆయన తన ప్రాణమును ఒక ఎంపికగా విడిచిపెట్టలేకపోయాడు. ఏది ఏమైనా, ఆయన చేయగలిగినదంతా చేశాడు. ఆయనపై రువ్వబడుచుండిన రాళ్ల చేత కొట్టబడుచు నలిగిపోవుచుండగా, ప్రభువైన యేసు తన ప్రాణమును చేర్చుకొనవలసినదిగా ఆయనను మనవి చేశాడు. ఆయన మరణమును ఎదుర్కొనుచుండుగా యేసు మాటలను జ్ఞాపకంచేసికొని ఆ ప్రార్థనను తన పెదవులతో పలికినవారిలో స్తెఫను మొదటివాడు.

*“యేసు తనకిష్టమైనప్పుడు తన ప్రాణమును పెట్టుట తనకిష్టమైనప్పుడు దానిని మరలా తీసికొనుట అదంతా ఆయన చిత్తములో ఉండినది. ఆ చివరి క్లిష్టమైన పరిస్థితిలో ఆయన సంపూర్తిగా సచేతనత్వముతో ఉండెను, మరియు సరిగ్గా మరణించుటకు ఆయన ఎన్నుకొని ఘడియలో తననుతాను తండ్రికి అప్పగించుకొనుటకు ఆయన ఎన్నుకొన్నాడు.”*[1]

---

సూచన

[1]Marcus L. Loane, *The Place Called Calvary* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1968), 127.